


డిఎస్సి 2008 అభ్యర్థులకు ఒకటి రెండు రోజుల్లో నియామక ప్రక్రియ


TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 359 బుధవారం 12 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## పార్లమెంటులో ఏపీ లిక్కర్ మంటలు!

ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే పెద్ద లిక్కర్ స్కాం ఏపీలో జరిగిందన్న సీఎం రమేశ్

కాంట్రాక్టులు పొందడం కోసమే రమేశ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నాడన్న మిథున్ రెడ్డి

సీఎం రమేశ్ బీజేపీ కోసం పనిచేస్తున్నట్లుగా లేదంటూ విమర్శలు



2లో

## కుంభమేళా నుంచి వస్తుండగా రోడ్డు ప్రమాదం

ఏడుగురు హైదరాబాద్ వాసులు మృతి




## 21వ శతాబ్దం భారత్‌దే

మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు

ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని,మిగతాది 2లో...

## ఏ బి సి డి లుగానే వర్గీకరణ చేయాలి

సీఎం రేవంత్‌తో మందకృష్ణ తదితరుల భేటీ

ఎస్సీవర్గీకరణ నివేదకలో లోపాలున్నట్లు వెల్లడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంద కృష్ణ మాదిగ భేటీ

రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తానని సీఎం చెప్పారన్న మంద కృష్ణ

ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోందని వ్యాఖ్య

2లో.



## రామరాజ్యంపేరుతో అరాచకాలు సాగిస్తే ఊరుకోం

ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం



2లో.

## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా పోరాటం చేస్తున్నాం

పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్

ముగ్గురు మంత్రులు కలిసి ఖమ్మం జిల్లాలో ఏకగ్రీవానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ

బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్న కేటీఆర్




హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త):ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా, విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.మిగతాది 2లో...

## తెలంగాణకు ఆంధ్రా కోళ్ల నిషేధం

కోళ్ల రవాణా జరక్కుండా చర్యలు - బర్డ్‌ఫ్లూతో సరిహద్దుల్లో తనిఖీలు



2లో



## ఇద్దరు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల...

గత నెల 22 నుంచి 29 వరకు జేఈఈ మెయిన్ తొలి సెషన్ పరీక్షలు

14 మంది విద్యార్థులకు 100 పర్సంటైల్

ఏపీకి చెందిన మనోజ్ఞ, తెలంగాణకు చెందిన బనిబ్రతకు 100 పర్సంటైల్

2లో

## రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దు

రాహుల్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో రాహుల్ పర్యటన రద్దు



హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయింది. షెడ్యూల్ ప్రకారం ఈ సాయంత్రం ఆయన హైదరాబాద్ కు వచ్చి... ఇక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో వరంగల్ కు వెళ్లాల్సి ఉంది. అక్కడ కాంగ్రెస్ కీలక నేతలతో ఆయన సమావేశం కావాల్సి ఉంది. పర్యటన అనంతరం ఈ రాత్రి 7.30 గంటలకు కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి ఆయన రైల్లో తమిళనాడుకు బయల్దేరాల్సి ఉంది. ఢిల్లీ నుంచి చెన్నై వెళ్తున్న విద్యార్థులతో రైల్లో అయన ముఖాముఖి నిర్వహిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఆయన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## విచారణ చేపడతాం

మెడికల్ పిజిలో స్థానిక కోటా వ్యవహారం

హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేసిన తెలంగాణ ప్రభుత్వం

విచారణ చేపడతామన్న ధర్మసనం....

కేసు ఏప్రిల్ 4కు వాయిదా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది.మిగతా 2లో...

# విచారణ చేపడతాం

(మొదటి పేజీ తరువాయి)

పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబిఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఇక విభజన అనంతరం ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలన్ననిబంధన ఉందన్న తెలంగాణ వాదనను తెలంగాణ హైకోర్టు ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోలేదు. అదీకాక 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానికత కోటా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం సైతం వాదించింది. ఇక ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో సైతం ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధప్రదేశ్‌కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని స్థానిక హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు లభించనున్నాయి. దీంతో హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇక పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునూ తెలంగాణకు వర్తింప జేయకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కోరింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానికత చెల్లదంటూ త్రిసభ్య దర్మాసనం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తాము దాఖలు చేసిన పిటీషన్‌ను సైతం విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే ముందు తాము విచారణ చేపడతామంటూ ఏప్రిల్ 4వ తేదీకి తదుపరి విచారణను జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం వాయిదా వేసింది.

## రామరాజ్యం పేరుతో అరాచకాలు సాగిస్తే ఊరుకోం

### ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హ్చెరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు.



సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

## పార్లమెంటులో ఏపీ లిక్కర్ మంటలు!

ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): ఏపీలో లిక్కర్ స్కాం పార్లమెంటులో వాడివేడి చర్చకు దారితీసింది. గత ఐదేళ్ల పాలనలో భారీ కుంభకోణం జరిగిందని, ఢిల్లీ లిక్కర్ స్కాంను మించి పదిరెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఆరోపించారు. ఆయనకు కౌంటరుగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కూడా తీవ్ర విమర్శలు చేయడంతో లోక్ సభలో కాసేపు లిక్కర్ మంటలు చెలరేగాయి. లోక్ సభ జీరో అవర్ లో మాట్లాడిన బీజేపీ ఎంపీ సీఎం రమేశ్.. ఏపీ లిక్కర్ స్కాంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య వైసీపీ పూర్తిగా లిక్కర్ విధానాన్ని మార్చివేసిందని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు చేయడమే కాకుండా, పూర్తిగా నగదు



రూపంలోనే విక్రయాలు జరిగాయని ఆరోపించారు. ఆయన మాట్లాడుతుండగా, జోక్యం చేసుకున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బీజేపీ ఎంపీపై విరుచుకుపడ్డారు. సీఎం రమేశ్ బీజేపీ కోసం కాకుండా టీడీపీకి పనిచేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నుంచి కాంట్రాక్టులు దక్కించుకునేందుకు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో లిక్కర్ స్కాంపై చర్చ జరగడంతో దేశవ్యాప్తంగా ఈ ఇష్యూ సంచలనం అవుతోంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ ను నియమించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వంలోని కొందరు కీలక ప్రజాప్రతినిధులకు ఈ స్కాంలో పాత్ర ఉందని టీడీపీ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. నేడో రేపో ఈ కేసులో అరెస్టులు ఉంటాయని చెబుతుండగా, ఏకంగా పార్లమెంట్ వేదికగా చర్చ జరగడం ఆసక్తికరంగా మారింది. లిక్కర్ స్కాంలో రూ.3 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తోంది.

## కుంభమేళా నుంచి వస్తుండగా రోడ్డు ప్రమాదం

### ఏడుగురు హైదరాబాద్ వాసులు మృతి

#### ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పుర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా పోరాటం చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా వ్యతిరేక పాలనపై ఇక ముందు కూడా కొట్లాడతామన్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రల్ని బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకుంటారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత బీఆర్ఎస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. పువ్వాడ అజయ్ వంటి నాయకులు ఓడిపోవడం బాధాకరమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా పార్టీ ఓడిపోయిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే అందరికీ పువ్వాడ అజయ్ గుర్తుకువచ్చాడన్నారు. వరదల సమయంలో జిల్లా మంత్రుల వల్ల పైసా ఉపయోగం కనిపించలేదని విమర్శించారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా



లేకపోవడంతో ఎంతో నష్టపోయామనే అభిప్రాయంతో తెలంగాణ ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో తాను ఖమ్మంలో పర్యటిస్తానని కేటీఆర్ అన్నారు.

## ఇద్దరు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

### జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల...

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): అఖిల భారత స్థాయిలో ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సెంటైల్ సాధించారు. అమ్మాయిల విభాగంలో ఏపీకి చెందిన గుత్తికొండ మనోజ్ఞకు 100 పర్సంటైల్ వచ్చింది. తెలంగాణ విద్యార్థి బనిబ్రత మజీ కూడా 100 పర్సంటైల్ సాధించాడు. మొదటి సెషన్ ఫలితాలకు %https://jeemain.nta.nic.in%/ వెబ్ పోర్టల్ ను సందర్శించాలి. ఈ ఏడాది జనవరి 22 నుంచి 29 వరకు జేఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహించడం తెలిసిందే. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్షకు 9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్ష జరగనుంది. కాగా, రెండు సెషన్ల నుంచి 2.5 లక్షల మంది విద్యార్థులను జేఈఈ అడ్వాన్స్ కు ఎంపిక చేస్తారు.

## 21వ శతాబ్దం భారత్‌దే

ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

## జన్మలో రాజకీయాల జోలికి వెళ్లను...

### నా ఆశయ సాధనకు పవన్ ఉన్నాడు: చిరంజీవి

### బ్రహ్మానందం, రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో బ్రహ్మ ఆనందం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం బ్రహ్మ ఆనందం. ఇందులో బ్రహ్మానందం తాతగా, రాజా గౌతమ్ ఆయన మనవడిగా నటించారు. తాజాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాదులో నిర్వహించగా, మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి వెళ్లడం వల్ల తన జీవితంలో వచ్చిన మార్పులను వివరించారు.



"ఇక నేను ఎప్పటికీ రాజకీయాల జోలికి వెళ్లను. నా ఆశలు, ఆశయాలు నెరవేర్చుడానికి, ప్రజాసేవ చేయడానికి పవన్ కల్యాణ్ ఉన్నాడు... ఇక నేను పూర్తిగా సినిమా రంగానికే అంకితం అవుతాను. ఇటీవల నేను పలువురు పెద్ద రాజకీయ నాయకులను కలుస్తుండడంతో చాలామంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అలాంటిదేమీ లేదు... రాజకీయంగా నేను ఎలాంటి ముందడుగు వేయడంలేదు. చిత్ర పరిశ్రమలోనే ఉంటాను. రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత నేను ఎంతో ఒత్తిడి అనుభవించాను. నన్ను మాటలు అన్నవాడ్ని, ఏమీ అనని వాడ్ని కూడా తిట్టాల్సి వచ్చేది. ఏం తిట్టాలో కూర్చుని మరీ రాసుకోవాల్సి వచ్చేది. నేను గంభీరంగా మారిపోవడం చూసి ఓ రోజు సురేఖ అడగనే అడిగింది... ఏంటండీ మీరు అసలు నవ్వడమే మానేశారు అంది. నాకే అనిపించింది... నాలోని హాస్య గ్రంథులు దొబ్బేశాయా అనుకున్నాను. కానీ రాజకీయాల నుంచి మళ్లీ సినిమాల్లోకి వచ్చాక నాలోని వినోదం మళ్లీ వచ్చింది" అని చిరంజీవి వివరించారు.

## తెలంగాణకు ఆంధ్రా కోళ్ల నిషేధం

### కోళ్ల రవాణా జరక్కుండా చర్యలు - బర్డ్‌ఫ్లూతో సరిహద్దుల్లో తనిఖీలు

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త):ఎపిలో బర్డ్‌ఫ్లూ కారణంగా ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకడంతో ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 6 వ తేదీన ఆదేశాలు జారీ చేయడంతో రోజుకు ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున వెటర్నరీ సంబంధిత అధికారులు సరిహద్దు తనిఖీ విధుల్లో ఉన్నారు. ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభించిన సంగతి తెలిసిందే. గోదావరి జిల్లాల్లో వైరస్‌తో లక్షల కోళ్లు చనిపోతున్నాయి. మరీ ముఖ్యంగా.. తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. దీంతో.. రెడ్ జోన్, సర్వేలెన్స్ జోన్‌లు ఏర్పాటు చేశారు. పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీల్లో సేకరించిన శాంపిల్స్‌కు బర్డ్ ఫ్లూ పాజిటివ్?గా నిర్ధారణ అయింది. ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినడం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్ళు మృత్యువాత పడ్డాయి. ఒక్కో పౌల్ట్రీ ఫాంలో రోజుకు 10 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను ఇప్పటికే పూడ్చి పెట్టడం, కాల్చేయడం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం వైరస్ సోకిన కోళ్లు, కోడిగుడ్లను కాల్చి వేసినట్లు పౌల్ట్రీ యజమానులు తెలిపారు. గడచిన ఐదారు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లను ఏయే ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా చేశారో ఆరా తీయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఏ బి సి డి లుగానే వర్గీకరణ చేయాలి

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు



ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.


# విపత్తుల సమయంలో ఆపదమిత్ర వాలంటీర్లు ఉత్తమ సేవలు అందించాలి

## - హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి






హనుమకొండ/ఫిబ్రవరి 11(జర్నలిస్ట్ వార్త): ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు అత్యుత్తమ సేవలు అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ శిక్షణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ వారు ఆపదమిత్ర వాలంటీర్లకు 12 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఇతర శాఖల సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. విపత్తుల




సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాల నుండి కాపాడటంలో ఆపద మిత్ర వాలంటీర్లు సేవలందించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా, ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించవచ్చునే మెలకువలను ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఫైర్ అధికారి కొండం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణలో చెప్పే మెళుకువలు నేర్చుకొని ఆపదకాల సమయంలో వారిని రక్షించు కోవడంతో పాటు పక్కవారిని రక్షించుకోవడానికి, పనికి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవ చేసిన వారమవుతావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఫైర్ అధికారి కె వెంకట సతీష్ కుమార్, హసన్ పర్తి తహశీల్దార్ ప్రసాద్, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

రాయపర్తి/ ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఎదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,
బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆనాడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని,కానీ ఆయన ఒంటెద్దు పోకడలతో అయకకు ఆయనే పార్టీ లోంచి బయటకు వెళ్లారని అన్నారు.ప్రజా సేవ చేసే వారిని ప్రోత్సహించడమే తప్ప కించపరచడం ఝాన్సీరాజేందర్ రెడ్డి కుటుంబానికి తెలియదని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మూడు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, తమ సేవల్ని మరింత విస్తరించాలని రాజకీయాలలోకి వచ్చిన ఝాన్సీ రెడ్డి




కుటుంబ సేవ దృక్పథం గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఝాన్సీ రెడ్డి నీ రాజకీయంగా ఎదుర్కోలేక ఎర్రబెల్లి దయాకర్ రావు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నీ చిత్తుగా ఓడిస్తామని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన బిల్లా సుధీర్ రెడ్డి నీ శాలువాలతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య,వల్లపు కుమార్,పట్టణ గ్రామపార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు,గుగులోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం

హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 11(జర్నలిస్ట్ వార్త):
ఇంటర్నెట్‌ను జాగ్రత్తగా ఉపయోగించడం ద్వారా సైబర్ ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా సమాచార అధికారి (డి.ఐ.ఓ) సుధీర్, జిల్లా రెవెన్యూ అధికారి గణేష్లు పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం(ఐడిఓసి)వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్.ఐ.సి)వారి ఆధ్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం(సేఫర్ ఇంటర్నెట్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బందికి సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం ఇంటర్నెట్ సేవలపై సందేహములను నివృత్తి చేశారు. సైబర్ భద్రత పై అవగాహన, బలమైన పాస్‌వర్డ్




వినియోగం, ద్విపాత్రిక ధృవీకరణ (2ఎఫ్.ఏ) సురక్షిత వెబ్ బ్రౌజింగ్, సైబర్ నేరాల నివేదిక విధానాల గురించి, ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించుకునే మార్గాలు సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం నివారణ, వ్యక్తిగత డేటా రక్షణ, సమాజంలో సైబర్ మోసాలు, హ్యాకింగ్, ఫిషింగ్, తదితర అంశాలపై (డి.ఐ.ఓ) సుధీర్




వివరించారు. మాల్వేర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో సురక్షిత డిజిటల్ ప్రవర్తన అలవర్చుకోవడం అత్యవసరమని నిపుణులు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి గౌరీశంకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ అనంత రామకృష్ణ, ఈడిస్ట్రిక్ట్ -జిల్లా మేనేజర్ (ఈడిఎమ్) శ్రీదర్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

## -ఆడే గజేందర్

బోథ్/ ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త):
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ అన్నారు .మంగళవారం నేరేడిగొండలోని క్యాంపు కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ అన్ని మండల అధ్యక్షుల సమావేశంలో దిశా నిర్దేశం చేశారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను యువజన కాంగ్రెస్ సభ్యులు నాయకులు యువతకు వివరించాలన్నారు. రాబోయే



రోజులలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి ని గెలిపించేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆడే వసంత్ నేరడిగొండా మండల అధ్యక్షులు హీరసింగ్,తలమడుగు మండల అధ్యక్షులు



సాయికిరణ్ , భీంపూర్ మండలం అధ్యక్షులు ముష్రన్ , సిరికొండ మండల అధ్యక్షులు సంజీవ్ , ఇచ్చోడ మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్ , బజరత్నూర్ మండల అధ్యక్షులు దినేష్ కుమార్, బోథ్ మండల అధ్యక్షులు యాటకిరి రాజు, నేరెడీగొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రహిల్ మాలిక్, సోషల్ మీడియా కో కన్వీనర్ పవర్ రాజేష్, యువ నాయకులు, సద్దాం , సల్మాన్, మక్బూల్,నాయకులు తొడసం శంకర్, పాలా శంకర్, మహేందర్ , శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డీ , సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణపై సమీక్ష

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 11(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణపై మంగళవారం ఆర్ అండ్ బి, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, గుంటూరుపల్లి, బొల్లికుంట గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ కి ఎయిర్ పోర్ట్ రావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరాల్లో వరంగల్ ఒక స్థానం కలిగి ఉంటుందని చెప్పారు. అందుకు ప్రతీ ఒక్క రైతు సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ సర్వేకు సంబంధించిన భూములకు హద్దులు నిర్ణయించుటకు రైతులు సహకరించాలన్నారు. రైతులు కోరిన విధంగా రోడ్డు కనెక్టివిటీకి ప్రతిపాదనలు తయారుచేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహశీల్దార్ నాగేశ్వర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ ఉంది,చికెన్ తినొద్దు

## -కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు



TOP PRIORITY
IMMEDIATE

GOVERNMENT OF TELANGANA
ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES (AH) DEPARTMENT

Memo.No.493/AH-II(1)/2025 -3, Dated:08.02.2025

Sub:- Animal Husbandry Department – Highly Pathogenic Avian Influenza (HPAI) – Preparedness of the District to prevent ingress of Avian Influenza - Reg.

Ref:- From Animal Husbandry Commissioner, DO No. K11053/2/2021-LH, Department of Animal Husbandry and Dairying, Ministry of FAHD, Government of India New Delhi Dt 07.02.2025

>><<

The attention of all District Collectors in the State is invited to the reference cited and inform that a highly pathogenic Avian Influenza (HPAI) is reported in other States of Country and Government of India has requested the States to strengthen the Bio-security Measures for preventing the spread of HPAI and protecting the poultry population.

2. The District Collectors are therefore requested to enhance awareness among the poultry farmers and stake holders and the public about the HPAI prevention and critical role of the bio-security measures and prevent transportation of sick birds, proper disposal of dead birds. They should be informed to bring any unusual deaths of poultry to the notice of staff in Veterinary and Animal Husbandry Department. District level meeting may be convened with Forest Department, Police Department, Health Department and Veterinary and Animal Husbandry Department to discuss the measures to be adopted to prevent the spread of the disease from other States into Telangana under intimation to Government.

SABYASACHI GHOSH
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
All the District Collectors in the State
Copy to:
1. The Director(FAC), Veterinary & Animal Husbandry, Telangana, Hyderabad
2. OSD to C.S. for information
SF/SC

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

**కల్లూరు /ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త):**
బర్డ్ ఫ్లూ ఉంది చికెన్ తినొద్దని కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కల్లూరు మండలంలో కోళ్లకి సోకుతున్న వైరస్ బర్డ్ ఫ్లూ తీవ్రత అధికంగా ఉందన్నారు. మండలానికి సరిహద్దు న ఉన్న ఏన్ టి ఆర్ జిల్లా తిరువూరు, గంపలగూడెం మండలాల లో బర్డ్ ఫ్లూ అధికంగా ఉండడం వల్ల అధికారులు చికెన్, కోడి గుడ్ల ను తినొద్దు అని జారీ చేసిన విష్యయాన్ని గుర్తుచేశారు. కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలంలో పలు కోళ్ల ఫామ్ ల లో కోళ్లు అధిక మొత్తంలో ఫ్లూ కారణంగా చనిపోతున్నాయి అనే వార్త తెలిసిన వెంటనే కల్లూరు మండలం ప్రజలకు కొంత కాలం వరకు చికెన్, కోడి గుడ్ల కు దూరం గా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్ల కల్లూరు మండల తహసీల్దార్ పులి సాంబ శివుడు తెలియచేసారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## -కాంబ్లే విజయ్ కుమార్




బోథ్/ ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణా రాష్ట్ర కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ అన్నారు. మంగళవారంఖరాత్వడా పాఠశాలలో యుద్ధ భేరి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 2 న హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించే కార్యక్రమానికి సిపిఎస్ బాధిత ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యా లో హాజరై కార్యక్రమం విజయవంతం చెయ్యాలని కోర్యారు. ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణా రాష్ట్ర పెన్షన్ స్కీం ఉద్యోగుల సంగం కోశాదికారి చిలుక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు







సత్తుపల్లి /ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): కరాటేలో సత్తుపల్లి విద్యార్థులు సత్తా చాటారు. ఫిబ్రవరి 9వ తేదీన ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట లో, ఫిబ్రవరి 2వ తేది ఖమ్మం లో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక సత్తుపల్లి మండలం యాతాల కుంట గ్రామానికి చెందిన చీకటి వసంత రావు, రజని దంపతుల కుమారులు కరాటే లో కట్టా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులు, సత్తుపల్లి ప్రజా ప్రతినిధులు. అభినందనలు తెలిపారు.కరాటే మాస్టర్ పిచ్చయ్యకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కరాటే లో అతి చిన్న వయసులోనే గోల్డ్, సిల్వర్, మెడల్స్ సాధించటం విశేషం అని తల్లిదండ్రులు ని అభినందించారు .

## పెద్దమ్మ తల్లి గుడిని సందర్శించిన మాజీ మంత్రి



రాయపర్తి/ ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కొత్తూరు గ్రామంలో ముదిరాజ్ కులస్తుల కోరిక మేరకు గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి గుడిని మంగళవారం మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, బిఆర్ఎస్ నాయకులు రంగు కుమార్ గౌడ్, కందికట్ల స్వామి,భాస్కర్,చందు రాము తదితరులు పాల్గొన్నారు.

## మారమ్మ పండుగ ఉత్సవాలకు ఎర్రబెల్లికి ఆహ్వానం



రాయపర్తి/ ఫిబ్రవరి 11(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఈ నెల 13,14 తేదీలలో నిర్వహించబోయే దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగా మారమ్మ పండుగ ఉత్సవాలకు రావాలని కోరుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం హనుమకొండ లోని అయన నివాసంలో గ్రామస్తులు గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య, గాడిపల్లి మల్లేష్, లింగాల కొమురయ్య, గాడిపల్లి రాజు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, బైరు యాకన్న, బాధ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు 45116 విరాళం అందజేత



రాయపర్తి/ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త)బీ మండలంలోని ఏకే తండా గ్రామ%శీ%లో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాత్మనకు ఆలయ అభివృద్ధి కి సహకరించాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం మాజీ టీపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి నీ కలువగా వెంటనే స్పందించిన ఆయన విగ్రహ ప్రతిష్టాపనకు 45116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి కి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సోమ నాయక్, ఎల్లయ్య,రవీందర్ నాయక్, డీలర్ పేరియా నాయక్, వసుంధర్ నాయక్, బద్రు నాయక్, రవి నాయక్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రఘు ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు/ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కినేని రఘు కి ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొనగా మంగళవారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి వెంట మాజీ జెడ్పీటిసి కట్టా అజయ్ కుమార్, మండల నాయకులు కాటమనేని వెంకటేశ్వరావు, రాయి సూర్యనారాయణ, పెడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, షేక్. కమ్లి, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, సిహెచ్ కిరణ్ కుమార్, సయ్యద్,చారు గుండ్ల సందీప్, దార్ల నరసింహారావు, బొక్క వెంకటేశ్వర్లు, కట్ట ఆర్లప్ప ఖమ్మంపాటి రమేష్, బివి, జరుపల లీలావతి, గుండ్ల కోటేశ్వరావు, మౌర్య, కటికలపూడి కళ్యాణ్ కిషోర్, బానోత్ కృష్ణ, పిచ్చిరెడ్డి, ఇర్ఫాన్, పెద్ద బోయిన నారాయణరావు, పుసులూరి శ్రీనివాసరావు, కర్నాటి సాంబశివరెడ్డి, మాధవరెడ్డి, బాలస్వామి, బుడ్డయ్య, కార్యకర్తలు ఉన్నారు.




## సోనాల మండలానికి నూతన అధికారులు



బోథ్/ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): ఇటీవల నూతనంగా ఏర్పడిన సోనాల మండలానికి మంగళవారం ఎమ్మార్వో మల్లేష్, ఎంపీడీవో రాజేశ్వర్ ని, సిబ్బంది ని సోనాల మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ భోజన్న, రామయ్ రాము, కసిరె పోతన్న, సుదర్శన్,పవన్ ,లాలు రామ్, ప్రకాష్, దేవ్రవ్, సత్యనారాయణ,బందు,అమృత్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్లబ్ అధ్యక్షుడిగా ధరావత్ కృష్ణ



తల్లాడ/ ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): వాలీబాల్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ధారావత్ కృష్ణను ఎన్నికయ్యారు. తల్లాడ మండల కేంద్రంలో వాలీబాల్ క్లబ్ నూతన అధ్యక్ష ఎన్నిక మంగళవారం స్థానిక గుంటుపల్లి శ్యాం ప్రసాద్ మామిడి తోటలో గరిడేపల్లి జివిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ధరావత్ కృష్ణను ఏకీగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎన్నికను రాష్ట్రస్థాయి వాలీబాల్ ప్లేయర్ గోపాల్ రెడ్డి, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జివిఆర్ ఆమోదించారు.. అనంతరం పెద్దలు గోపాల్ రెడ్డి,జివిఆర్ మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక ఉల్లాసానికి,దేహ దారుఢ్యతను సమతుల్యం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు ప్లే గ్రౌండ్ లో సామరస్యతతో, ఒకరికొకరు స్నేహ సంబంధాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా అధ్యక్షుడుగా ధరావత్ కృష్ణను,వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ ను, క్లబ్ గవర్నర్ జివిఆర్,గోపాల్ రెడ్డి, క్లబ్ మిత్ర బృందం శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్, పెద్దలు ఈలప్రోలు చిన్న కోటయ్య,కానిస్టేబుల్స్ రవి,బాలాజీ,గుడిపల్లి రాంబాబు,ప్లేయర్స్ రోబో, సంపత్,వినోద్, రామారావు,అరుణ్,కృష్ణ, నాగ,మనోజ్, సత్యనారాయణ,చక్రి, అరుణ్,పుల్లారావు, యాసీన్ భాష,( దాదా) ఇజర్లపూడి చింటూ శ్రీకాంత్ రెడ్డి. భార్గవ్. శీను. రాంబాబు. ఉపేందర్. శేఖర్.రాజు.తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -కలెక్టర్ రాజర్షి




బోథ్/ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి అన్నారు. మంగళవారం బోత్ మండలంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చదువు పరిసరాల శుభ్రత పై అవగాహన కలిగించారు. పాటల రూపంలో పాడుతూ వాటి భావం వివరించారు. చదువు ఎంతటి ప్రాధాన్యత ఉంటుందో వివరించారు. చదువు ప్రతి మనిషికి సంస్కారం జ్ఞానాన్ని ఇస్తుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి వ్యాధులు రాకుండా హాయిగా జీవించవచ్చు అని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గురుకుల కళాశాలలో, కేజీబీవీ లల్లో, ఆదర్శ పాఠశాలల్లో, ఈ కార్యక్రమాలను కళాజాతి బృందంచె అవగాహన చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జి సంగీత ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాజాతి బృందం,చాకటి రవీందర్ కళాకారులు గుంజాల రమేష్ ,గట్టు వెంకట్రావు, మామిడిపల్లి రాజా లింగు, రాథోడ్ శంకర్, నగేష్ ,ఆశిష్ ,నరసమ్మ, మదిరిరాజు, శ్రీలత. మసాలా వైస్ ప్రిన్సిపల్ లత, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మాధవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటే మీసేవలో అవసరం లేదు: పౌరసరఫరాల శాఖ వర్గాలు

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త):
రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన లేదా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, కాబట్టి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఇదివరకు కూడా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించడంతో మీసేవ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ అధికారులను పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించడంతో సోమవారం సాయంత్రం నుండి స్వీకరిస్తున్నారు. పలు మీసేవ కేంద్రాల్లో ఉదయం నుండే వరుస కట్టారు. సోమవారం రాత్రి నుండి ఈ వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## రైతుల సమస్యకు పరిష్కారం

### - సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్



బోథ్ /ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త): రైతులకు సమస్యగా ఉన్న రోడ్డు వేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో దశాబ్దాలుగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు తమ సొంత నిధులతో సుమారు 2 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేయడం జరిగింది అన్నారు. బోథ్ కర్షకులు ఆ రహదారి పై నడవాలంటేనే నిత్య నరకం అనుభవించేవారు. అయినప్పటికీ చేసేది లేక నిత్యం తమ పొలాలకు రాళ్లు రప్పల మయమైన ఆ దారి గుండానే తమ పొలాలను వెళ్లాల్సిన పరిస్థితి.నెలకొందన్నారు.
ఇటీవల సంబంధిత రైతులు తమ దృష్టికి రోడ్డు సమస్యను తీసుకురాగ వెంటనే స్పందించిన రోడ్డు నిర్మాణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పెద్దవాగు కబ్రాస్తాన్ నుంచి కిష్టాపూర్ శివరాం వరకు ఉన్న రాళ్లదారిని బాగు చేయించి. సుమారు రెండు కిలోమీటర్ల వరకు రహదారిపై ఉన్న రాళ్లు రప్పలను తొలగించి సొంత నిధులతో రోడ్డు వేయించారు. దీంతో సమస్యలకు పరిష్కారం లభించింది. ఎన్నో ఏళ్లుగా రైతులు పడుతున్న కష్టాలు తొలగిపోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చట్ల ఉమేష్ సామాజిక బాధ్యతను గొప్ప మనసును అభినందిస్తున్నారు.



## డిఎస్‌సి 2008 అభ్యర్థులకు ఒకటి రెండు రోజుల్లో నియామక ప్రక్రియ

హైదరాబాద్,ఫిబ్రవరి11(జర్నలిస్ట్ వార్త):
డిఎస్‌సి 2008 అభ్యర్థులకు గుడ్ న్యూస్
ఏళ్ల తరబడి నియామకాల కోసం ఎదురు చూస్తున్న డిఎస్‌సి 2008 అభ్యర్థులకు ఒకటి రెండు రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి కానున్నది. హైకోర్టు ఆదేశాల మేరకు 1,382 మందికి అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తూ త్వరలో విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయనున్నది. విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే ఆయా జిల్లాల్లో అభ్యర్థులకు జిల్లా విద్యాశాఖాధికారులు పోస్టింగులు ఇవ్వనున్నరు. హైకోర్టులో విచారణ సందర్భంగా 1,382 మంది డిఎస్‌సి 2008 అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తామని విద్యాశాఖ న్యాయస్థానానికి తెలిపగా, తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు




నియామక ప్రక్రియ పూర్తి చేసేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతున్నది.
2008లో నోటిఫికేషన్‌లో డిఎడ్ అభ్యర్థులతో భర్తీ కాగా మిగిలిన 2367 పోస్టులను అర్హత సాధించిన బి.ఇడ్ అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా కాంట్రాక్ట్ పద్ధతిన నియమించాలని హైకోర్టు గత ఏడాది ఫిబ్రవరిలో ఆదేశాలు జారీ చేసింది. 2367 మందికిగాను 1382 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలకు ఆసక్తి చూపారని, ఎంఎల్‌సి ఎన్నికల నియమావళి రావడంతో నియామకాలకు కొంత గడువు కావాలంటూ హైకోర్టును ప్రభుత్వం గడువు కోరింది. ఎన్నికల నియమావళి కోర్టు ఉత్తర్వుల అమలుకు అడ్డంకి కాదని వాటిని అమలు చేయాల్సిందేనంటూ గత వారం తేల్చి చెప్పడంతో విచారణకు హాజరైన విద్యాశాఖ కమిషనర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు వివరణ ఇచ్చారు.

# పిచ్చెకించిన ఎన్టీఆర్

## వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం




విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్



అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.



# హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.






# ప్రభాస్ విడుదల చేసిన 'బ్రహ్మా ఆనందం' ట్రైలర్


కొంత విరామం తరువాత, ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'బ్రహ్మా ఆనందం'. ఆయన కుమారుడు రాజా గౌతమ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే... మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన రాహుల్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ట్రైలర్‌ను ఇటీవల హీరో ప్రభాస్ విడుదల చేశారు.ట్రైలర్‌ను చూస్తే ఇది ఒక భావోద్వేగభరితమైన చిత్రంగా అనిపిస్తుంది. నాటక కళాకారుడు కావాలనుకునే ఒక యువకుడికి కొంత డబ్బు అవసరం అవుతుంది. అనుకోకుండా ఒక వృద్ధుడు తనకు మనవడిగా ఉంటే ఆరు ఎకరాల పొలం ఇస్తానని చెబుతాడు. అయితే తనతో ఉన్న పది రోజులు తన స్వార్థం కోసమే కాకుండా ఇతరుల మేలు కోసం కూడా ఆలోచించాలనే షరతు పెడతాడు. ఆ తరువాత ఏం జరిగిందనేది ఆసక్తికరంగా ఉంది. భావోద్వేగంతో పాటు వినోదం కూడా ఈ చిత్రంలో జోడించినట్లు కనిపిస్తుంది. మీరు కూడా ఈ ట్రైలర్‌పై ఒక లుక్కేయండి.

# సంజయ్ దత్ కు రూ. 72 కోట్ల ఆస్తి రాసిచ్చి చనిపోయిన మహిళా వీరాభిమాని



సినీ హీరోలకు విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే. అభిమాన హీరోల కోసం కొట్టుకోవడం కూడా చూస్తుంటాం. తమ హీరోల సినిమాలు విడుదలైతే ఫ్లెక్సీలు కట్టడం, పాలాభిషేకాలు చేయడం కూడా సాధారణ విషయమే కానీ, తాను అభిమానించే హీరోకు ఏకంగా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రాసివ్వడం ఎప్పుడైనా విన్నామా...? కానీ, ఇది జరిగింది. విషయం తెలిసిన ఆ హీరో చలించిపోయారు.వివరాల్లోకి వెళితే... ముంబైకి చెందిన నిషా పాటిల్ కు బాలీవుడ్ హీరో సంజయ్ దత్ అంటే విపరీతమైన అభిమానం. తొలి నుంచి కూడా ఆయనను అభిమానిస్తోంది. ఆయన ప్రతి సినిమాను లెక్కలేనన్ని సార్లు చూసింది. ఇటీవలే ఆమె కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు కాగా... ఆమె పేరిట దాదాపు రూ. 72 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. తనకు చివరి రోజులు దగ్గర పడుతున్నాయనే విషయాన్ని గ్రహించిన నిషా పాటిల్... 2018లోనే తన ఆస్తి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బు సంజయ్ దత్ కు చెందేలా వీలునామా రాయించింది. ఆమె చనిపోయిన తర్వాత ఆమె వీలునామా దస్తావేజులు సంజయ్ దత్ ఇంటికి వచ్చాయి. విషయం తెలిసిన సంజయ్ దత్ షాక్ కు గురయ్యారు. పరిచయం లేని వ్యక్తి ఆస్తి రాసివ్వడం చూసి చలించిపోయారు. అయితే ఆ ఆస్తిని సంజయ్ దత్ తీసుకోలేదు. ఆ ఆస్తి తిరిగి ఆమె కుటుంబానికి చెందేలా చూడాలని తన లీగల్ టీమ్ కు సూచించారు. ఇంత గొప్ప అభిమానిని కలవలేకపోవడం బాధగా ఉందని చెప్పారు. కనీసం ఆమె కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని అన్నారు.

# 'తండేల్' పైరసీదారులకు అల్లు అరవింద్ హెచ్చరికలు



'తండేల్' చిత్రాన్ని పైరసీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ చిత్ర నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు హెచ్చరించారు. ఇటీవల ఓ ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో ఆ పైరసీ ప్రింట్ ప్రదర్శించడం దారుణమని, చిత్ర విజయాన్ని ఆస్వాదించే సమయంలో ఇదొక ప్రతిబంధకం అయిందని అల్లు అరవింద్, బన్నీ వాసు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ, కొందరు తెలిసి, మరి కొందరు తెలియక ఇలా సినిమాలను పైరసీ చేస్తున్నారని, వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపులలో ఆ లింక్స్ ను ఫార్వర్డ్ చేస్తున్నారని, అలా పైరసీ చేస్తున్న వారిని, దాన్ని ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతున్నామని, వాళ్లంతా జైలుకు వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు. ఫిల్మ్ ఛాంబర్ చర్యల వల్ల కొన్ని ఏళ్లుగా సినిమా పైరసీ జరగడం లేదని, అయితే రెండు నెలల నుంచి మళ్లీ ఈ రాక్షసి విరుచుకుపడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'గేమ్‌ఛేంజర్'ను ఇలాగే ఆన్‌లైన్‌లో విడుదల చేశారన్నారు. చాలా ప్రయత్నాలు చేసి లింక్‌లు తొలగించినట్లుగా వివరించారు. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాళ్లు పగలూ రాత్రి పైరసీ నియంత్రణకు పని చేస్తుంటారని అల్లు అరవింద్ చెప్పారు. సోషల్ మీడియాలో పెట్టిన వారు, ఫార్వర్డ్ చేస్తున్నవారి సమాచారాన్ని సైబర్ క్రైమ్ విభాగం దృష్టికి తీసుకెళ్లామని, వారందరినీ అరెస్టు చేయిస్తామని తెలిపారు. నాగచైతన్య %-% సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కించిన చిత్రమే 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మించారు.